# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయిస్

బి.ఎస్.ఎన్.ఎల్. (రిజిష్టర్ నెం. 4906)

తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్.

సర్క్యులర్ నెం.01/2026 తేది. 19-01-2026

డియర్ కామ్రేడ్స్.

గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలతో...

3వ వేజ్ రివిజన్/పి.ఆర్.సి.పై బి.ఎస్.ఎన్.ఎల్.లో వున్న యూనియన్లు, అసోసియేషన్లు ఈ నెల 7,8,9 తేదీలలో సుదీర్ఘంగా చర్చ జరిపి డైరెక్ట్ హెచ్.ఆర్.ని కలిసి తమ అసంతృప్తిని తెలియజేశారు. ఇది ఇలానే కొనసాగితే ఆంధోళన చేస్తామని హెచ్చరించారు. వేజ్ అగ్రిమెంట్ జరిగి 3 నెలలు గడిచినా అది మేనేజ్ మెంట్ కమిటీకి చేరలేదు. మనము తేది. 08-01-2026న మధ్యాహ్న సమయంలో దేశం మొత్తంలో ధర్నా చేస్తున్నామని చెప్పినప్పుడు మేనేజ్‌మెంట్ మేల్కొని ఆ రోజు ఉదయం 11.00 గంటలకు చర్చలకు పిలిచారు. మనము చర్చలు జరుగుచున్నప్పుడే మేనేజ్‌మెంట్ కమిటీ అప్రూవల్ చేస్తామని చెప్పి హడావిడిగా సాయంత్రంలోగా మేనేజ్‌మెంట్ కమిటీ అప్రూవల్ చేసింది. అయినా మనము ముందు తెలిపిన ప్రకారముగా దేశం మొత్తంలో ధర్నా కార్యక్రమం విజయవంతం చేశాము. ఆ తరువాత బి.ఎస్.ఎన్.ఎల్ ఫుల్ బోర్డుకు ఎప్పుడు పంపిస్తారని అడిగితే సరియైన సమాధానం లేదు. దానికై మన నాయకులు ఈ రోజు అనగా తేది. 20-01-2026న తిరిగి సమావేశం కానున్నారు. మేనేజ్‌మెంట్ తన మొండి వైఖరిని మరియు ఇచ్చిన మాటను మార్చడంతో నాయకులు తదుపరి కార్యక్రమాలు చేపట్టనున్నారు. కావున మీరందరు కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేసి 3వ వేజ్ రివిజన్ / పి.ఆర్.సి.ని సాధించుకుందాం.

2) తేది. 09-01-2026న హరికిషన్ సింగ్ సుర్జిత్ భవన్‌లో 10 సెంట్రల్ ట్రేడ్ యూనియన్లు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఒక కన్వెన్షన్‌ను నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వము లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోకుంటే తేది. 12-02-2026న దేశం మొత్తంలో కార్మికులందరు సమ్మెలో పాల్గొనాలి పిలుపునిచ్చారు. మనము కూడా ఈ పిలుపును విజయవంతం చేయాలని కోరుతున్నాను.

3) తేది. 18-01-2026న మహబూబ్‌నగర్ జిల్లా 8వ వార్షిక సమావశము రెడ్ క్రాస్ భవన్‌లో కా॥ రాజరత్నం గారి అధ్యక్షతన జరిగినది. ముందుగా జండావందన కార్యక్రమం నిర్వహించారు. ఆ తరువాత జిల్లా కార్యదర్శి గారు తన పదవీ కాలంలో చేపట్టిన సమస్యలు మరియు ఆర్గనైజేషన్ గూర్చి సవివరంగా తెలియజేశారు. వారు జమా ఖర్చుల నివేదికను కూడా సభ ఆమోదానికి సమర్పించారు. దానిని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సమావేశాలకు సుమారుగా 60 మంది కార్మికులు హాజరైనారు. వారితో సహా కా॥ బి. గీత జిల్లా కార్యదర్శి

సర్కిల్ ఆఫీస్, కా॥ వి. ధనుంజయరావు జిల్లా కార్యదర్శి, సంగారెడ్డి, కా॥ జి.కె. హనుమంతరావు ఎ.సి.ఎస్. మరియు కా॥ శ్రీహరి గార్లు హాజరై ప్రసంగించారు. కొందరు తమ సమస్యలను వివరించారు. అవి ముఖ్యంగా కొందరు అధికారులు కక్షసాధింపు చర్యగా గ్రూప్ -డి ఉద్యోగులను టార్గెట్ చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. సి.ఎస్.సి.లలో పని చేస్తున్న కార్మికులను కూడా భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఇది మంచి పరిణామం కాదు. సర్కిల్ కార్యదర్శి మాట్లాడుతూ సభ్యులు లేవనెత్తిన సమస్యలపై వివరణ ఇచ్చి 3వ వేజ్ రివిజన్/పి.ఆర్.సి.లపై బి.ఎస్.ఎన్.ఎల్.లో జరుగుతున్న పరిస్థితిని సవివరముగా తెలియజేశారు. బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్ ముందు తెలియజేసిన దానికి విరుద్ధంగా పనిచేస్తుందని తెలియజేశారు. చాలా మంది కార్మికులు స్టాగ్నేషన్లతో బాధపడుతున్నారని కూడా తెలియజేశారు. ఆ తరువాత జిల్లా కార్యదర్శి గారు కూడా సభ్యుల సమస్యలపై వివరణ ఇచ్చారు. చివరిగా 2026-2028 లకు ఎన్నికలు జరిగాయి. కా॥ కె. రాజరత్నం అధ్యక్షులుగా, కా॥ పి. ఆంజనేయులు జిల్లా కార్యదర్శిగా, కా॥ కృష్ణయ్య కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. వారందరికీ సర్కిల్ యూనియన్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నది. జిల్లా కార్యదర్శి వందన సమర్పణతో సమావేశం ముగిసినది.

4) తేది. 01-01-2026 నుండి 3.6% ఐ.డి.ఎ. పెరిగింది. అంటే మొత్తం 233.2+3.6-236.8% తేది. 01-01-2026 నుండి అమలవుతుంది. దీనిపై ఆర్డర్స్ రావలసి వున్నది.

5) ట్రాన్స్‌ఫర్ పాలసీ, ప్రమోషన్ల పాలసీలపై బి.ఎస్.ఎన్.ఎల్.లో ఎలాంటి అభివృద్ధి లేదు. అధికారులతో ఎన్ని మార్లు చెప్పినా స్పందన రాలేదు, గుర్తించాలి.

6) మన యూనియన్ గుర్తింపు తేది. 16-01-2026న ముగియనున్న తరుణంలో దానిని తేది. 16-07-2026 వరకు పొడిగించారు. ఆ తరువాత ఎన్నికలు ఎలా జరుపుతారనేది తెలుపుతారు.

7) మన యూనియన్ సర్కిల్ కార్యవర్గ సమావేశములు తేది. 13-02-2026 మరియు 14-02-2026న ఆదిలాబాద్ పట్టణములో జరుగును. ముందు తెలియజేసినట్లుగా ఆదిలాబాద్ జిల్లా వారు జిల్లా కార్యదర్శులకు మరియు సర్కిల్ కార్యవర్గ సభ్యులకు వసతి కల్పించగలరు, ఇది గుర్తించాలి. ప్రస్తుత పరిస్థితులలో వారు సమావేశం జరపడం గర్వించదగ్గ విషయం, కావున వారికి సహకరించవలసినదిగా కోరుచున్నాను.

భవదీయుడు,

**విప్లవాభివందనములతో...**

ఎ. రాజమౌళి

**(కా॥ ఎ. రాజమౌళి)**
సర్కిల్ కార్యదర్శి,
ఎన్.ఎఫ్.టి.ఇ.తెలంగాణ